నీటి సమస్యలు రాకుండా చూడాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

మహ్మదాబాద్, మార్చి 25 : గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం మండలంలో ఆమె ఆకస్మికంగా పర్యటన చేపట్టారు. మొదటగా మండలంలోని నంచర్ల ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఎఫ్ఎల్ఎన్, ఏ ఐ ల్యాబ్‌లను పరిశీలించి విద్యార్థులకు కంప్యూటర్ విద్యను తప్పకుండా అందించాలని సూచించారు. పదో తరగతి పరీక్షలు ఉన్న కూడా కంప్యూటర్ విద్యను కొనసాగించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ లక్ష్యం మేరకు మంచి చదువులు చదివి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తెలిపారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో తాగు నీరు, సాగు నీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించి ధర్మా పుల్, సంగాయిపల్లి గ్రామాల్లో తాగు నీటి సమస్యలు వస్తున్నాయని తాగునీటి సమస్యలు రాకుండా వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుతం ఉన్న రెవెన్యూ కార్యాలయాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మార్చుకోవాలని, ఇంటర్ మీడియట్ రెండో సంవత్సరం ప్రారంభంకావడంతో ఇప్పుడున్న భవనాన్ని పూర్తిగా జూనియర్ కళాశాలకు అప్పగించాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌రెడ్డి, వ్యవసాయాధికారి నరేందర్, మిషన్ భగీరథ ఏఈ అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న బాబు

పాలమూరు, మార్చి 25 : మామిడి రైతులు మామిడి కాత సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానశాఖ హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ బాబు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ ఫంక్షన్‌హాల్ మామిడి రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైమాట్లాడారు. మామిడి పూత దశ నుంచి కాత, ఎగుమతి, దిగుమతి, కొనుగోలు తదితర విషయాలను గురించి చర్చించారు. మామిడికాత రైతులు, కొను గోలు దారులతో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వాణిజ్య చర్చలు సాగాయి. కార్యక్రమంలో ఏజీఎం, ఏపీఈడీఏఆర్ నాయుడు, హార్టికల్చర్ యూనివర్సిటీ సైంటిస్టులు సుచిత్ర, జిల్లా ఉద్యానశాఖ అధికారి వేణుగోపాల్, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్పీ

పోస్టర్‌ను విడుదుల చేసిన ఎస్పీ జానకి

మహ బూబ్‌నగర్, మార్చి 25 : యువత ప్రజలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్పీ జానకి అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ తన చాంబర్‌లో గంజాయి, కల్తీ కల్లు నిర్మూలన పోస్టర్ విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి, కల్తీ కల్లు నిర్మూలనకు సంబంధించి అవగాహన కల్పించేందుకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో తర ఫున ప్రచార కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని నిర్ణయించారు. నార్కోటిక్ బ్యూరో వారు రూపొందించిన పోస్టర్‌ను విడుదుల చేశారు. కార్యక్రమంలో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ బుచ్చయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణితంతో ప్రతి ఒక్కరికీ అవినాభావ సంబంధం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 25: సమాజంలో ప్రతి ఒక్కరికీ గణితంతో అవినాభావ సంబంధం ఉందని మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంజీయూ సైన్స్ కళాశాలలో గణిత విభాగం, ఎంటీటీఎస్ ట్రస్టు సంయుక్తంగా నిర్వ హించిన 6 రోజుల 'ఇనిట్‌మ్యాథ్-2025' శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో మొట్ట మొదటిసారిగా నల్గొండ జిల్లాలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఈనెల 17 నుంచి 22వ తేదీ వరకు శిక్షణ ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 51మంది ఎంపిక కాగా అందులో ఉమ్మడి జిల్లా నుంచి ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు నవ్యశ్రీ, శిరీష, ఎంవీఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు శృతి, అఖిల మొత్తం నాలుగురు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పద్మ అనురాధ, విజయలక్ష్మి, సీహెచ్ రవళి, రమేశ్‌రెడ్డి, మధుసూదన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Revalli Mahesh S/o Late.Revalli Ranggaiah, aged 33 years, Occ: Business,R/oH.No.1-1-9/I/6/E/3, New MothiNagar, Mahabubnagar Dist., **Applicant /Borrower,** Revalli Venkatamma W/o Late. Revalli Ranggaiah, aged 55 years, Occ: Business, R/o H.No.1-1-9/I/6/E/3, New Mothi Nagar, Mahabubnagar Dist., **Co-Applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతర రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & Parcel of residential house plot No.16, an extent 133.33 Sq.Yards,in Sy.No.181, situated within the limits of Boyapally Village, Mahabubnagar Mandal & Dist. **Bounded by: East:** Plot No.17, **West:** Plot No.15, **North:** 33ft Road, **South:** Plot No.23.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినందున బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, శ్రీమతి ఎమ్.జ్యోతి భర్త ఎమ్.నర్సింహా రెడ్డి, నివాసం: పస్పుల (గ్రామం), మరికల్ మండలం, నారాయణపేట్ జిల్లా వారు దిగువ తెలిపిన ఆస్తి తనఖా ద్వారా ఆర్థిక సహాయం పొందుటకు బ్యాంకును సంప్రదించారు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఆమె టైటిల్ డీడ్‌కు చెందిన లింక్ డాక్యుమెంట్లలో ఒకటి అయిన ఒరిజినల్ రిజిస్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1787/1990 పోయినదనీ మరియు సదరు ఆస్తిపై ఎలాంటి తాకట్టు రుణభారాలు లేవని బ్యాంకుకు తెలియజేశారు. ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు సదరు ఆస్తిపై ఏదేని హక్కు లేదా సదరు ఆస్తి సెక్యూరిటీపై ఆమెకు రుణం మంజూరుపై ఏవేని అభ్యంతరాలు ఉన్నచో వారు నేటి నుండి ఐదు రోజులలోగా వారి అభ్యంతరాలను తెలియజేయవలెను. ఎలంగా అభ్యంతరాలు అందనినో దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తి సెక్యూరిటీపై రుణం మంజూరు నిమిత్తం శ్రీమతి ఎమ్.జ్యోతి అభ్యర్థనను సదరు ఆస్తిపై ఎలాంటి మూడవ పార్టీ క్లెయింలు లేవని భావించి పరిగణలోకి తీసుకోబడును. పై సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరి స్వాధీనంలో ఉన్నా ఆమెకు తిరిగి అప్పగించగలరు.

షెడ్యూల్ ఆస్తి: కిష్టియన్‌పల్లి H/o, మహబూబ్‌నగర్ (Vg), మహబూబ్‌నగర్ అర్బన్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద గల సర్వే నెం.144/2లో ప్లాట్ నెం.39, విస్తీర్ణం 212.66 చ.గజాల, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.218, దక్షిణం: 33' రోడ్, తూర్పు: ప్లాట్ నెం.40, పడమర: ప్లాట్ నెం.38.
తేది: 21-03-2025
సం/- కె.ప్రతాప్ కుమార్, B.Com, LL.B
అడ్వకేట్
ఇం.నెం.1-4-130/ఎ/7/బి, కమల నెహ్రూ కాలనీ, మహబూబ్‌నగర్, (మొబైల్ నెం.9848069541)

సమస్యలను పరిష్కరించాలి

మూసాపేట(అడ్డాకుల), మార్చి 25 : స్థానిక సమస్యలను వెంటనే అమలు చేయాలని కోరుతూ కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అడ్డాకుల తాసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యం రాజు మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో దళితవాడలను అభివృద్ధి పనులు చేయడం లేదని, బలీదుపల్లిలో ఆరు నెలలుగా ఎస్సీ కాలనీ వీధులైట్లు లేవని, గుడిబండ, తిమ్మాయిపల్లి, దళితులు సాగుచేసుకుంటున్న భూములను ఆగ్రకుల పెత్తందారులు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు వేయాలని కోరారు. అనంతరం వారి సమస్యలను పరిష్కరించాలని కొరుతూ తాసీల్దార్ శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండలాధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి బాలరాజు, జిల్లా కార్యదర్శి ఎం కుర్మయ్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రశాంత్, నాయకులు నాగవర్ధన్, ఆంజనేయులు, నర్సింహా, కుమార్ నరేందర్, నాగరాజు, రాజేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రైల్వే గేటు మూసివేత

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మార్చి 25 : కౌకుంట్ల మండలం పుట్టపల్లి గ్రామ సమీపంలోని 79 నెంబర్ రైల్వే గేటు వద్ద ఈనెల 26, 27వ తేదీల్లో మరమ్మతులు చేపట్టనున్నట్లు రైల్వే అధికారులు కౌకుంట్ల మండల తాసీల్దార్‌కు పంపిన నివేదికలో రైల్వే గేటును మూసివేయనున్నట్లు తాసీల్దార్ రహమాన్ తెలిపారు. ఈ దారిన వెళ్లే వాహనదారులు గోపన్‌పల్లిలో నుంచి వెళ్లి రైల్వే గేటునెంబర్ 77 ద్వారా వెళ్లాలని రైల్వే అధికారులు సూచించినట్లు తాసీల్దార్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించి రైల్వే సిబ్బందికి సహకరించాలని కోరారు.

ప్రజాపాలనలో ఆశ కార్యకర్తల

నిర్బంధం దారుణం

- హక్కుల కోసం అడిగితే ఉక్కుపాదమా ?
- నిరసన తెలిపితే అరెస్టులా ?
- హామీలు ఏమయ్యాయని 'ఆశ'ల నిలదీత
- భగ్గుమంటున్న కార్యకర్తలు

నారాయణపేటటౌన్ : పట్టణంలోని నిరసనలో మాట్లాడుతున్న ఆశ కార్యకర్తలు

మహబూబ్‌నగర్ అర్బన్ : నిరసన తెలుపుతున్న నాయకులు

మహబూ బ్‌నగర్‌అర్బన్, మార్చి 25 : ఆశ వర్కర్స్‌ను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం ఆపాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆశ వర్కర్స్ యూనియన్‌తో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు కురుమూర్తి, దీప్లానాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు రూ.18వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న ఆశలను అడ్డుకొని అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకురాలు పద్మ, యాదమ్మ, సౌజన్య, చంద్రకాంత్, సంధ్య, భువనేశ్వరి, చంద్రలేఖ, గౌతమి పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, మార్చి 25 : ఎన్నికల సందర్భంగా ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా అధ్య క్షుడు వెంకట్రామ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆశకార్యకర్తల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా మంగళవారం ఊట్కూర్ మండలం పులిమామిడి ప్రభుత్వ ప్రాథమిక దవాఖాన ప్రాంగణంలో ఆశ కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఆశ కార్యకర్తలు చేపట్టిన నిరసన దీక్షకు మద్దతుగా సీఐటీయూ జిల్లా అధ్య క్షుడు వెంక ట్రామరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఆశల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలన్నారు. రూ.18వేల వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అలాగే పెన్షన్స్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుడు శివప్ప గౌడ్ మాట్లాడుతూ ఆశకార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టమని హెచ్చరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ అధ్య క్షురాలు పద్మమ్మ, యూనియన్ నాయకులు జైనాబి, ఆషాబీ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవా బ్‌పేట, మార్చి 25 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఎదుట ఆశ కార్యకర్తలు మంగళవారం ధర్నా చేపట్టారు. ఆశ కార్యకర్తల పట్ల ప్రభుత్వం, పోలీసులు చూపుతున్న అణచివేత వైఖరిని నిరసిస్తూ.. మండుటెండలో ధర్నా, ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ సోమవారం రోజు ఆశకార్యకర్తలు శాంతి యుతంగా కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తుంటే.. పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తించి మహిళలపై లాఠీచార్జి చేసి అరెస్టు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు రాములమ్మ, శ్రీమతమ్మ, జ్యోతి, నిర్మల పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, మార్చి 25 : ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వద్ద ఆశకార్యకర్తలు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆశకార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశలను ఆక్రమంగా సోమవారం అరెస్టు చేశారన్నారు. ప్రభుత్వం ఆశలకు ప్రతినెలా రూ.18వేలు ఇవ్వాలని, జాబ్‌కార్డు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, మార్చి 25 : ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట మంగళవారం నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ అధికారులు, ప్రభుత్వం మాతో పనులను చేయించుకుంటూ తమ సమస్యల పట్ల స్పందించడంలేదని ఆరోపించారు. ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చకపోతే ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు ఆనురాధ, మంజుల, యాదమ్మ, మదనమ్మ పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేటటౌన్, మార్చి 25 : ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి నిన్న జరిగిన కోఠి కమి షరేట్ ధర్నాలో ఆశ కార్యకర్తలను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లో బంధించిందని ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసుల చేత అరెస్టు చేయిస్తే ఉద్యమం ఆగదన్నారు. దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి కాశప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్ నిరసనకు మద్దత్తు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు నిర్మల, లక్ష్మి, శివమ్మ, నర్సమ్మ, మహేశ్వరీ పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్, మార్చి 25 : రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం ఆశ కార్యకర్తల పట్ల వ్యవహరిస్తున్న నిరం కుశ వైఖరి నశించాలని డిమాండ్ చేస్తూ మక్తల్ జాతీయ రహదారిపై ఆశకార్యకర్తలు భారీ ఎత్తున నిరసన కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ఆశకార్యకర్తలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు గోవిందమ్మ, యశోద, సుజాత, వెంకటమ్మ, అనురాధ, అనిత, లక్ష్మి, పార్వతమ్మ, సంతోష, రేణు, పద్మ, సావిత్రమ్మ, రక్షిత, బాలమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, మార్చి 25 : ఆశ కార్యకర్తల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు బాల్‌రాం డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆశకార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశకార్యకర్తలు అనురాధ, శశికల, మహేశ్వరి పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలో రంజాన్ కానుకలు

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్ : ఇఫ్తార్ విందులో పాల్గొన్న శ్రీనివాస్‌గౌడ్

మహబూ బ్‌నగర్ అర్బన్, మార్చి 25 : తెలంగాణ మైనార్టీ సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మదీనా మసీద్, మోనప్పగుట్ట నూర్ మసీ ద్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. రంజాన్ నెలలో పేద ముస్లింల కుటుంబాలకు కేసీఆర్ ప్రభుత్వంలో ప్రత్యేక తోఫా ఇచ్చేవారని గుర్తు చేశారు. రంజాన్ మాసంలో ముస్లింలు కలిసి కట్టుగ ఇఫ్తార్ విందులు జరుపుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అల్లా ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అన్వర్‌పాషా, ముఖ్తూద్, ఖలీం, మోసిన్‌ఖాన్, ఇమ్రాన్, జావేద్‌బైగ్, జావేద్, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, గణేశ్, శివరాజ్, సాయిలు, నవకాంత్, శ్రీనివా స్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, మార్చి 25 : గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ముస్లింలు రంజాన్ పండుగను సుఖసంతో షాలతో జరుపుకొనేందుకు ప్రతి పేద ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా కిట్ల పంపిణీ చేసేంది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేసింది. పేద ముస్లింలు రంజాన్ సుఖసంతోషాలకు దూరం కా కూడదనే ఉద్దేశంతో మండల కేంద్రంలో చిన్నపొర్ల గ్రామానికి చెందిన డాక్టర్ మక్బుల్ అహ్మద్ ముస్లింలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాషా, అన్వర్ బాగు, అజ్జల్ అహ్మద్, అస్మత్, మహబూబ్, అబ్దుల్ రజాక్, మహమ్మద్ ఇలియాస్, అబ్దుల్ హక్ పాల్గొన్నారు.

కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మార్చి 25 : రంజాన్ పండుగ సందర్భంగా కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ జహం గీర్ ఇస్రంపల్లికి చెందిన నిరుపేదలైన వంద మంది ముస్లిం మహిళలకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు తాహర్ పాషా, నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ శంకర్

వరికోత యంత్రాన్ని అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్

గండీడ్, మార్చి 25 : ప్రజలు బ్యాంకులను సద్వినియోగం చేసు కొని లబ్ధి పొందాలని ఎస్‌బీఐ వెన్నాచేడ్ బ్రాంచ్ మేనేజర్ కాట్రావత్ శంకర్ అన్నారు. మంగళవారం ఎస్‌బీఐ బ్యాంకు ఆర్థి క సహాయంతో అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి) నుంచి పెద్దవార్వల్ గ్రామానికి చెందిన కసిరెడ్డి లలితాచెన్నారెడ్డికి వరికోత యంత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బ్యాం కుల ద్వారా రుణాలు తీసుకుంటే వడ్డీ తక్కువగా ఉంటుందని ప్రభుత్వ పథకాలు కూడ వర్తిస్తాయన్నారు. తమ బ్యాంకు పరిధిలో ఇ సకపటికే ఒక హార్వేస్టర్, రెండు ట్రాక్టర్లు, పదివరకు డైరీ రుణాలు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇలాంటి బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, నరేందర్, రాజేశ్, వెంకటయ్య, బాలరాజ్, వెంకట్‌రెడ్డి, కాశీనా థ్‌రెడ్డి, మాణిక్యం పాల్గొన్నారు.

జనరల్ దవాఖానలో కేసు విచారణ

మహబూ బ్‌నగర్, మార్చి 25: మూడు రోజుల కిందట మహబూ బ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానలో చికిత్స పొందుతూ వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో మృతి చెందిన ఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఘటనపై టుటౌన్ సీఐ ఏజాజ్‌ద్దీన్ కారకులైన వైద్యసిబ్బందిని విచారణ చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్ జనరల్ దవాఖా సూపరిం టెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ చాంబర్‌లో సీఐ , ప్రొఫెసర్ల కమిటీతో కలిసి ఘటనకు సంబంధించిన వైద్యసేవలపై విచారణ నిర్వహించారు. వ్యక్తిగత కారణాలతో జడ్చర్లకు చెందిన రవీంద్ర (23) ఆత్మహత్యాయత్నాం పాల్పడి జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఈ నెల 21వ తేదీన చేరారు. వైద్య సిబ్బంది ఒక ఇంజక్షన్ దవాఖానలో అందుబాటులో లేకపోవడం వల్ల వైద్యుడు బయటకు రాసి ఇవ్వగా. తీసుకొచ్చి ఇంజక్షన్ ఇచ్చిన కొద్ది సేపటికే ఊపిరాడక మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు రవీంద్ర మృతి ఘటనపై ప్రొఫెసర్లతో కమిటి వేసి విచారణ జరిగింది. ఆ రిపోర్ట్‌తో పాటు కెమికల్ అనాలసిస్, పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ క్రమంలో వైద్యుడు స్వరూప్, నర్సింగ్ సిబ్బందిని విచారించారు.

నిందితుడికి 25 ఏళ్ల జైలుశిక్ష

నారాయణపేట, మార్చి 25 : ఫోక్సో కేసులో ఓ నిందితుడికి 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.60వేల జరిమానా విధించడంతోపాటు రూ.5లక్షల నష్టపరిహారం ఇవ్వాలని మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే నారాయణపేట మండలానికి చెందిన మైనర్ బాలిక హైదరాబాద్‌లోని బుద్వేల్‌లో పని చేస్తున్న సమయంలో బుద్వేల్‌కు చెందిన అభిలాశ్ (21) ప్రేమ పేరుతో వేధించాడు. కాగా ఆ బాలిక 1మార్చి 2024న కర్నాటక రాష్ట్రం అన్వార్ వద్ద తమ బంధువుల పెళ్లికి వెళ్లి సాయంత్రం 5గంటల సమయంలో నారాయణపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉండగా అభిలాశ్ మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి బుద్వేల్‌లోని ఓ ఇంట్లో ఉంచి పలుమార్లు అత్యాచారం చేశాడని బాలిక తండ్రి 2/3/2024 రోజున పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై ఎస్సై వెంక ట్రేశ్వర్లు కేసు నమోదు చేసుకోగా సీఐ శివశంకర్ విచారణ చేపట్టి కో ర్టులో చార్జీషీటు దాఖలు చేశాడు. డీఎస్పీ లిం గయ్య సూచన మేరకు కోర్టు లైజెనింగ్ ఆఫీసర్ కృ